మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం । 22 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8

## బియ్యం పట్టివేత

**సూర్యాపేట, సెప్టెంబర్21(మనం న్యూస్):** సూర్యాపేట-జనగాం రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా 280 బస్తాల 14 టన్నుల ప్రభుత్వ రేషన్ బియ్యంను పట్టుకున్నట్లు ఎస్. సైదులు తెలిపారు. రేషన్ బియ్యంను రవాహణా చేస్తున్న గణేష్, అంజిలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# ఆయిల్‌ఫామ్ తోటల సాగుపై రైతులను ఎక్కువగా ప్రోత్సహించాలి : కలెక్టర్

- ఉద్యాన ఆయిల్‌ఫామ్ పంటల సాగుపై మంత్రి ప్రత్యేక కృషి
- ఈసంవత్సరంలో పదివేల ఐదు వందల ఎకరాల సాగు లక్ష్యం
- రైతులకు పంట సాగులో మెళుకువలు అందించాలి
- యువ రైతులను ప్రోత్సహించాలి



**సూర్యాపేట, సెప్టెంబర్21(మనం న్యూస్):** జిల్లాలో అయిల్ ఫామ్మ్ తోటల సాగుకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం మునగాల మండలంలోని మాదారం, గణపవరం అలాగే మునగాలలో సంబంధిత శాఖాధికారులతో కలిసి విస్రృత్తంగా పర్యంటించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ ఆయిల్‌ఫామ్ పంట సాగు విధానం ప్రభుత్వ సబ్సిడీ అంతర పంటల సాగు అంశాలపై రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ అవగాహన కల్పించి ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చొరవతో 5వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా అయిందని తెలుపుతూ ఉద్యన, ఆయిల్ ఫామ్ పంటలపై మరింత మంది రైతులను ప్రోత్సహించి పంట సాగును జిల్లాలో పెంచేలా చూడాలని కోరారు. ఆనంతరం మునగాలలో డ్రమ్ ఫీడర్‌తో 5ఎకరాలలో వరి సాగు చేసిన టి. రాఘవరెడ్డి రైతు పంట పరిశీలించారు. తదుపరి స్థానిక కనక దుర్గా ఫెర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేసి యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ-పాస్ ద్వారా రైతులకు అందించే అమ్మకాలను పరిశీలించారు. జిల్లాలో 3466 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదన్నారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకే యూరియా అందించాలని కలెక్టర్‌కు సూచించారు. ఈసమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి శ్రీధర్‌గౌడ్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాధ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

...ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సూచనలు సలహాలు తీసుకోవాలి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్21(మనం న్యూస్):** ఆయుష్మాన్ భవన కార్యక్రమంలో భాగంగా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అత్యవసర సమయంలో 14416 నెంబర్‌ను ఈ ఉచిత ట్రోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. మానసిక రోగులకు అందించే ఉచిత మందులు వారి రికార్డులు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు రవి, ఆరోగ్య కార్యకర్తలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తాం: ఎమ్మెల్యే




**నాగారం, సెప్టెంబర్21(మనం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం అందజేస్తామని తుంగతుర్తి శానసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నాగారంబంగ్లా గ్రామ పంచాయతీలోని రహదారిబంగ్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతిష్మాత్మాకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా నాగారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 260మంది లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఆనంతరం కార్యాక్రమాన్ని ఉద్దేశించి ప్రసగించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, పీడీ కిరణ్‌కుమార్, మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, చిల్లర చంద్రమౌళి, సర్పంచ్ కుంభం కరుణాకర్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో గాలి శోభారాణి ఎంపీటీసీ వడ్డె పరుశరాములు, జంపాల శోభారాణి, ఈరేటి స్వప్నఆంజనేయులు, యాదగిరి, వెంకన్న, శ్రీనివాస్, బుక్క అంజయ్య, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

**గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

గృహలక్ష్మి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీరామఫంక్షన్‌హాల్‌లో 249మంది గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రం ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, ఎంపీడీవో ఉమేష్‌చారి, తహసిల్దార్ జక్కి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2 మనం
Follow : @Manamnews
శుక్రవారం | నల్లగొండ
22 09 2023
www.manamnews.com
epaper.manamnews.com
నల్లగొండ

# యాభై వేలఆర్థిక సహాయం అందజేత

**పెద్ద అడిశర్లపల్లి సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం,నర్సర్లపల్లి లో జరిగిన అతి పెద్ద ప్రమాదంలో మృతి చెందిన పీఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామం ఒకే కుటుంబానికి చెందిన మద్దిమడుగు ప్రసాద్ అతని భార్య,కుమారుడు మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్న యాదాద్రి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ శ్రీ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ అలాగే ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట మండల ముఖ్య నాయకులు మెండే వెంకటయ్య రిటైర్డ్ ఆర్మీ,స్థానిక నాయకులు సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి మాధ గోవర్ధన్ గౌడ్,ముఖ్య నాయకులు సుధాకర్ గౌడ్,పోల్కంపల్లి సర్పంచ్ కడారి శ్రీనివాస్ యాదవ్,గట్టునెమలిపూరీ స ్ ం ్ ప ం చ్ వెంకటేష్,మాదాపురం సర్పంచ్ జగన్ నాయక్,గణపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటయ్య,ఉపసర్పంచ్లు రెడ్డిమల్ల శ్రీనివాస్,గుండాల అంకాలు, మండల ముఖ్య నాయకులు బూరం గురువయ్య,తోటకూరి బౌరయ్య,తోటకూరి శ్రీను,గణపురం యువకులు అక్కంపల్లి యువకులు పాల్గొనడం జరిగింది.



# ఉత్తమ గ్రామ పంచాయతీ లో సమస్యలు చూడవలిసిందేనా...?

**-రెండవ వార్డు లో కాలనీ వాసుల ఆవేదన**
**-ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోండి**





**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 21,(మనం న్యూస్ ):** వర్షాకాలం వచ్చిందంటే చాలు కొన్ని చోట్లలో మండల కేంద్రం వాసుల కష్టాలు వర్ణనాతీతం.రాత్రి కురిసిన వర్షానికి సాక్షాత్తు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ%శీ%లో వర్షపు నీటి నిల్వతో కుంటను తలపించినది.ఆ నీటిని గ్రామ పంచాయితీ సిబ్బంది టె%శీ%కలతో రహదారి పై తోడివేస్తున్న దృశ్యం కనిపిస్తుంది.పాలకులు మారిన బతుకులు మారుతాయని అనుకున్న మాకు ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా? మా బతుకులు.. మారవా? అంటూ రెండో వార్డ్ కాలనీ వాసుల ఆవేదన..ఉత్తమగ్రామ పంచాయతీగ ఎన్నికయినా మన ఊరిలో సమస్యలు చూడవలసిందే నా అని కొందరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మండల కేంద్రం లోని రెండవ వార్డు లో ఎంపీడీవో ఆఫీస్ బజార్లో డ్రైనేజీ కాలువ లు, సిసి రోడ్లు సక్రమంగా లేవు, (ఎస్సీ ) మాలకాలనీలలో కొన్నిచోట్ల సిసి రోడ్లు, మురుగు ప్రవహించే కాలువలు లేవు మాకు మౌలిక వసుల తో పాటు పలు సదుపాయాలు కల్పిస్తామని మాయ మాటలు చేప్పి ఎన్నికలో ఓట్లు అడిగి గెలిచారని తమ గోడును వెల్లబోశారు.మళ్లీ ఈ వార్డుల్లో ఓటు వేయమని వస్తే ఎవరైనా ఓటు తో బుద్ధి చెబుతామని ఘాటు వాక్యాలు చేస్తున్నారు. వాస్తవానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎంపీడీవో బజార్లో మురు గు కాలువలు, సిసి రోడ్లు కట్టిస్తామని పలు సార్లు కొలతలు తీసుకొని ఇప్పటి వరకు పనులు చెపట్టలేదని వార్డ్ సభ్యుని తో పాటు కాలనివాసులు ఆసహనం వ్యక్తం చేసున్నారు.సమస్యలను పలు సార్లు సంబంధిత ప్రజాప్రతినిది, అధికారులకు దృష్టికి తీసుకు వెళితే నిధులు రావడం లేదని షాకు తో మేము ఏమిపనులు చేయలేమని చెబుతున్నారని రెండవ వార్డ్ సభ్యుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నన్ను నమ్ముకొని గెలిపించిన కాలనీ వాసులకు ఉన్న సమస్య లు తీర్చడం లో ఎలా? న్యాయం చేయాలనీ ప్రశ్నిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. మండలంలోని పలు కాలనీలు వాన పడితే పలు ప్రాంతాలు బురదమయం అవుతున్నాయని తెలిపారు.రోడ్లపై వరద నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ప్రజలు కాలం గడుపుతున్నారని పలువురు వ్యక్తం చేస్తున్నారని అన్నారు .చిన్నపాటి వర్షాలకే కొన్ని ప్రాంతాలలో రోడ్లన్నీ కుంటలను తలపిస్తు, వర్షం ఎక్కువగా పడితే ఇండ్లల్లోకి కూడా వస్తాయని ప్రజలు తెలియజేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మండల కేంద్రంలోని పలు విధులలో బురదమయంగా మారి నడవడానికే నరకప్రాయంగా మారుతున్నాయని పలు చోట్ల సరైన అంతర్గత రోడ్డు సౌకర్యం లేని కా ర ణ ం గా వ ం ం డ ్ ల ( ప ్ జ ల క ం అ వ స్థ ల ం తప్పడం లేదని వాపోతున్నారు . సంవత్సరాలు గడుస్తున్నా మండల కేంద్రంలోని ఎస్. సి కాలనీ లో సరైన సి.సి రోడ్డు వసతి లేదు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారుతుంది. రోడ్ల పైన నీరు నిలిచి ఉండడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నామని వార్డ్ సభ్యులు సైదులు ఆవేదన వ్యక్తం చేసినారు.. ప్రభుత్వం ఒకవైపు మౌలిక వసతులు కల్పిస్తున్నామని ఇందుకోసం లక్షలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా ఆచరణలో అమలు కావడం లేదని వాపోతున్నారు.. ఈ బాధలు తమకు ఎన్నాళ్లంటూ ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు సిసి రోడ్ల సౌకర్యం లేక మరో వైపు వ్యాధులతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కావున ఇకనైనా ఎమ్మెల్యే మరియు మండల పంచాయతీ అధికారులు స్పందించి రెండో వార్డ్ లో సిసి రోడ్డు, డ్రైనేజి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





మండల కేంద్రం లో రెండవ వార్డు సమస్య లు తీర్చండి
-రెండవ వార్డ్ సభ్యులు దేవతల సైదయ్య -

నల్గొండ జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీకి అవార్డు అందుకున్న అడవిదేవులపల్లి గ్రామం , చిన్నపాటి వర్షం నీటితో నిండింది అట్టి వర్షం నీటిని గ్రామపంచాయతీ సిబ్బంది ఒకరు నీటిని తోడి వేయడం జరుగుతుంది గ్రామంలో మురుగు కాలువలు సిసి రోడ్లు లేక కొన్నిచోట్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కానీ ఎవరు పట్టించుకోవడం లేదు విష జ్వరాలు వచ్చి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అధికారులు ఇప్పటికైనా స్పందించి కొత్తగా మురుగు కాలువలు సిసి రోడ్లు నిర్మాణం చేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.



## ఫాస్టర్ ఫెలోషిప్ మీటింగ్ లో నూతన కమిటీ ఎన్నిక



**మాడుగులపల్లి సెప్టెంబర్ 21 ( మనం న్యూస్ ):** మాడుగులపల్లి మండలం తోపుచెర్ల గ్రామం గెత్సేమనే ప్రార్థన మందిరం లో మాడుగులపల్లి మండల ఫాస్టర్ ఫెలోషిప్ మీటింగ్ లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . మండల అధ్యక్షులుగా పాస్టర్ బొంగరాల శ్యామ్ దయాకర్, ప్రధాన కార్యదర్శిగా మెడిరాజ్ , శేఖర్, కోశాధికారిగా జి జాన్, ఉపాధ్యక్షులు ఎజ్రా శాస్త్రి, కార్యదర్శి రాజేష్, ఎలిషా , కన్వీనర్ సామేలు , సురేష్, లీగల్ అడ్వజర్స్ జాకారియా, జనార్ధన్, రాజు , గౌరవ అధ్యక్షులు యేసు రత్నం లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోపాస్టర్ సీమోను తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి



**నల్గొండ -సెప్టెంబర్ 21( మనం న్యూస్ ):** పట్టణ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఆర్డిఓఎన్ రవి, ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్, మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. ఉప్పలమ్మ తల్లి లైట్ మోటర్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్ల అడ్డ వద్ద నిలగొల్పిన వినాయక విగ్రహం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంజి యాదగిరి, ఉపాధ్యక్షుడు దాసరి శంకర్, కోశాధికారి నారబోయిన రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి జాన్ పాల్, రాము, బాబు రావు, ప్రవీణ్, జహంగీర్, సైదులు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈటెలను కలిసిన కర్రె ప్రవీణ్



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** బిజెపి ఎలక్షన్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ను యాదగిరిగుట్టకు చెందిన నాయకులు కర్రె ప్రవీణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. షామీర్పేటలోని ఈటల నివాసంలో ఆయనను కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాను గత 15 సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్ , బజరంగ్దళ్ లలో చేస్తున్న సేవలను గుర్తించి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆలేరు నియోజకవర్గ టికెట్ ను కేటాయించాలని కోరారు. తనకు టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. పార్టీలోని అన్ని వర్గాలను, నియోజకవర్గంలోని ప్రజలందరికి అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. తనకు టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ కోకల సందీప్, రాఘవుల సాయి, కర్రె శ్యాం, శ్రావణ్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న ఇవ్వాలి : రచ్చ శ్రీనివాస్

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా అఖిల భారత పద్మశాలి అన్న సత్రం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీకొండ జోగయ్య అధ్యక్షతన జరగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కీ భారత రత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తొలి దశ మలి దశ ఉద్యమంలో ముందుండి పోరు సల్పిన గొప్ప యోధుడు అని కొనియాడారు. తన యొక్క జల దృశ్యమును తెలంగాణ కోరకు ఇచ్చిన గొప్ప వ్యక్తిత్వం ఆయనది 97 సంవత్సరాల వయసులో కూడా ఢిల్లీ చల్లటి చలిలో దీక్ష చేసిన ఆనంతరం . 97 కులాలకు ఎ సమస్యలున్న నేనున్న అని వారందరికీ అండగా ఉంటానని అనేవారని , చేనేత వర్గాలకు సొసైటీ లను ఏర్పాటు చేసిన ఘనత బాపూజీ గారిదే అన్నారు. అన్న దాన సత్రాలు ఉన్నాయంటే వాటికి మార్గదర్శనం చేసిన వారు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు



. దీకొండ జోగయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ బాపూజీచరిత్ర తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చేసిన కృషి నీ పాఠ్యాంశాలలో పెట్టాలని ముఖ్య కుడల్లోలో బాపూజీ విగ్రహాలను పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటబతిని ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి పులగం చక్రపాణి , కైరం కొండా సుదీర్, కైరంకొంద మదు, అంకం నర్సింహ, ఎక్కలదేవి నరహరి, గుజ్జ బలరాం,గుజ్జ నిర్మల,పులగం బాలరాజు, కోడూరి రాజు, దీకొండ వెంకట్,ఎర్రగుంట్ల శేఖర్ , కైరంకొంద శ్రీహరి, వల్లకాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు. .

# అంక్కంపల్లి గ్రామం లో ఒకే కుటుంబం లో ముగ్గురు చనిపొవడం చాలా బాధాకరం

**పెద్దఅడిశర్లపల్లి సెప్టెంబర్22(మనంన్యూస్) :** పీఏపల్లి మండల పరిధిలో గల అంక్కంపల్లి గ్రామానికి చెందిన మద్దిమడుగు ప్రసాద్,రమణమ్మ తో పాటు వారి కుమారుడు అవినాష్ నిన్న సాయంత్రం చింతపల్లి మండలం లోని నసర్లపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల తోటి విషయం తెలుసుకున్న ఆదివాసీ జాతీయ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ గారు మరియు జగన్ లాల్ నాయక్,కేతావత్ భీల్యానాయక్ ,వడ్త్యా రమేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆదివాసీ జాతీయ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ గారు 25,000/-రూపాయల ను ఆర్థిక సహాయం అందజేశారు అనంత రం వారి కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు చనిపొవడం చాలా బాధాకరం అని వారి కుటుంబ సభ్యులకు అండగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యం మల్లేపల్లి సర్పంచ్ కొప్పుల అమర్నాథ్ గౌడ్, అచ్చుమ్మ కుంట సర్పంచ్ కుమార్ నాయక్,%జీదీవీ% జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు నేల్సన్,యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ నా యక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కున్రేడ్డి



రాజశేఖరరెడ్డి,కిరణ్ నాయక్,కంబాల పల్లి వుల్లయ్య,కొండల్,వినొద్,రవెంష్,జైపాల్ నాయక్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# జనగాం పాండు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**భువనగిరి, సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** భువనగిరి మండలం తుక్కపురం గ్రామంలో అరుంధతి యూత్ అసోసియేష్ గణనాథుని ప్రాంగణంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగాం పాండు మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులతో రానున్న కాలంలో మరింత సేవ కార్యక్రమాలు చెయ్యాలని, భువనగిరి మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, భువనగిరి పిఎసిఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్ , రచ్చ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సందెల సుధాకర్, అతికం లక్ష్మి నారాయణ గౌడ్, జడల యశీల్ గౌడ్, చిన్నం మల్లిఖార్జున్, మాజీ సర్పంచ్ పుట్ట అరుణ వీరేష్, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ గౌడ్, సిలివేరు మధు, బత్క అశోక్, శెట్టి శ్రీకాంత్ జనగాం మహేష్ , పల్లేపాటి



రవికుమార్(కొండల్), జనగాం అశోక్ , పాల క్రాంతి గౌడ్ ,గుడిసె రాజశేఖర్, జనగాం శ్రీను ,అరుంధతి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చింతపల్లి సెప్టెంబరు 21 (మనం న్యూస్):**

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... నాగార్జునసాగర్ హైదరాబాద్ రాష్ట్ర రహదారిపై నాలుగోల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన సన్నాయిల శ్రీశైలం యాదవ్ (45) రహదారిపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనల్లో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. బ్రెయిన్ డెడ్ కావడం వల్ల.. కిడ్నీలను ఆస్పత్రికి దానం చేశారు. ఇతనికి భార్య ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. ఇంటికి యజమాని కోల్పోవడం వల్ల కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగి పోయారు.



## అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులకు అవగాహన



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 21 (మనం న్యూస్) :** స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే 2023 కి సంబంధించి మండలంలోని అన్ని పాఠశాలలో 3వ, 6వ మరియు 9వ తరగతుల విద్యార్థులలో నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించేటట్లుగా పరీక్ష నిర్వహించాల్సి ఉంటుందని, అందులో భాషలు, గణితము, పరిసరాల విజ్ఞానము, సాంఘిక శాస్త్రము విషయాలపై పరీక్ష నిర్వహించాల్సి ఉందని, ఇందుకు ఆరు నమూనా పరీక్షలను 23,27 సెప్టెంబర్ నెల, 03, 27, 31 అక్టోబర్ నెల, 02 నవంబర్ నెల తేదీలలో నిర్వహించాల్సి ఉందని, దీనికి సంబంధించి మండలంలోని అన్ని పిఎస్, యుపిఎస్, జడ్పిహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ ఆత్మకూర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశం కూరెళ్ళ ఆత్మకూరు కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి , డి.అరవిందరాయుడుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిహెచ్ చిత్తరంజన్, డిఆర్పి 2023 నిర్వహణ విధానం తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ దేవి దేవాలయ నిర్మాణం



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 21 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రములో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిణి దంపతులు నిర్మాణం చేపటగా అంగరంగ వైభవంగా ఆలయం నిర్మాణం కాబోతుందని, స్థపతి తమిళనాడు కు చెందిన ఎస్ రామలింగం పర్యవేక్షణలో తమిళనాడు మేస్త్రీలు నిర్మాణం చేస్తున్నారని, దాదాపు రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నట్లు, ఆలయంతో పాటు వంటగది, కొబ్బరికాయలు సామగ్రి అమ్ముకొనుటకు మడిగలు, పూజారి కొరకు గది నిర్మాణము చేపడుతున్నారు. అనుభవజ్ఞులైన వారిచే అన్ని డిజైన్ లు చేయించారని, పాత గుడి పూర్తిగా జీర్ణోద్ధరణ జరిగిందని, నాలుగు మాసాలలో పూర్తిచేయాలని ఉన్నట్లు స్థపతి తెలిపారు.

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**మర్రిగూడ, సెప్టెంబర్ 21(మనం న్యూస్ ):** మర్రిగూడ మండల కేంద్రంలో కొత్త బస్ స్టాప్ వద్ద వివేకానంద కాలనీ లో ఏర్పాటు చేసినట్టి వినాయక మండపం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం యూత్ సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య,కమిటీ సభ్యులు పగడాల యాదయ్య,వెంకటం పేట బాలయ్య, అంజయ్య,రఘు,శ్రీరాములు,శేఖర్, శంకర్,సిల్వేరు రమేష్ ,అంజి,ఎల్లేష్.శ్రీశైలం రోహిత్ తేజ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మతాలకతీతంగా శాంతిని నెలకొల్పాలి



**వేములపల్లి సెప్టెంబర్ 21( మనం న్యూస్ ):**అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సొసైటీ ఫౌండర్ మహమ్మద్ ఖాలెద్ అహమ్మద్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ,వేములపల్లి మండలంలో ఉర్దూ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్నేషనల్ డే ఆఫ్ పీస్ సందర్భంగా ఐక్య రాజ్య సమితి దేశాలన్నీ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 తేదీన జరుపుకుంటాయి. అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదని,ఎటువంటి అల్లర్లు, ఘర్షన్లు కేకుండా శాంతియుత జీవనానికే ప్రజానీకం మొగ్గుచుపుతుందన్నారు. శాంతి కపోతాలు, ప్రపంచ శాంతికోసం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అనేక ప్రపంచశాంతికోసం తమవంతు ప్రయత్నాలు, ఆచరణీయ కార్యక్రమాలు చేపట్టడానికి ఉద్దేశించిన రోజున్నారు.ఇది కాలం గడిచేకొద్దీ అంతర్జాతీయ శాంతి దినోత్సవం నిజంగానే 1981లో సెప్టెంబర్ 21న ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశం ప్రారంభ సందర్భంగా కోస్టారికా సమర్పించిన తీర్మానం ప్రకారం ప్రతి ఏటా సెప్టెంబర్ 21ని ప్రపంచ శాంతి దినంగా జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించిందన్నారు. ప్రపంచ దేశాల మధ్య శాంతి ప్రపంచ శాంతిని తెలంగాణ రాష్ట్రంలో కూడా మత సంబంధాలు లేకుండా శాంతిని నెలకొల్పాలన్నారు. మహమ్మద్ ఖలేద్ విద్యార్థులకు నోట్ బుక్స్ స్టేషనరీలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రిన్సిపాల్ అశ్వరుల్ హక్ అన్వర్ల, మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్ ,వార్డ్ నెంబర్ షేక్ లతీఫ్, పుట్టల సందీప్, అబ్దుల్ కుద్దుస్ పాల్గొన్నారు.

## పాల్వాయి సృజమని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి.



**మునుగోడు సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** మాజీ మంత్రివర్యులు,రాజ్యసభసభ్యులు స్వర్గీయ శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి గారి సతీమణి పాల్వాయి సృజామణి గురువారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి చండూరు మండలం ఇడుకుడ గ్రామంలోనీ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ఆత్మకు శాంతి చేకూరాలని పార్థివదేహానికి పూలమాలలు వేసి,వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తు

**– పలు రకాల అంశాలపై దరఖాస్తు చేసిన ఆర్టీఐ కార్యకర్త చింత బాలయ్య**
**– జిల్లా కన్వీనర్ కొదారి వెంకటేష్ యాదవ్ పర్యవేక్షణ**
**– హాజరైన ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్**



**భువనగిరి, సెప్టెంబర్ 21(మనం న్యూస్):** భువనగిరి జిల్లా మున్సిపల్ కార్యాలయంలో చింత బాలయ్య అనే సమాచార కార్యకర్త పలు అంశాలపై సమాచార హక్కు చట్టం- 2005 ప్రకారం దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తు ను భువనగిరి జిల్లా కన్వీనర్ కొదారి వెంకటేష్ యాదవ్ పర్యవేక్షణలో ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ సుమీత కి దరఖాస్తును అందజేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం బత్తుల గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం మీద ప్రతి ఒక్క పౌరుడు అవగాహన పెంచుకోవాలని, ఆర్టీఐ చట్టాన్ని ప్రజలకి ఒక వజ్రాయుధంగా పని చేస్తుందని, ఈ చట్టం ప్రకారం జరిగే అవినీతిని వెలికితీసే విధంగా పని చేసి, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాలన విభాగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందిం చడానికి దోహదపడుతుంద న్నారు. గురువారం రోజున దాఖలు చేసి ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం ఎంత వరకు బహిర్గతం అవుతుందో, సమాచారం రావడానికి రాజకీయ, సామాజిక దృష్ట శక్తులు అడ్డ పడుతాయా లేక అని దరఖాస్తు గడువు ముగిసే వరకు వేచిచూడాలి.

## గణనాథులను దర్శించుకున్న అమిత్ రెడ్డి



**చిట్యాల, సెప్టెంబర్ 21(మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలలో నెలకొల్పబడిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. మెమోరియల్ ట్రస్టు ద్వారా గ్రామంలో పలు విగ్రహాల దాత అయినటువంటి అమిత్ రెడ్డి పలు మండపాల వద్దకు వెళ్లి గణనాథులను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని యువకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసిలు జనగాం నరసింహ గౌడ్, కల్లూరి మల్లారెడ్డి, మామిడాల పాండు యువకులు గ్రామ ప్రజలుపాల్గొనడం జరిగింది.

## బాలింతలు గర్భిణీలకు ఆరోగ్య లక్ష్మి పౌష్టికాహారం భోజనాలు



**త్రిపురారం, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** త్రిపురారం మండలం బాలింతలు గర్భిణీలకు ఆరోగ్య లక్ష్మి పౌష్టికాహారం భోజనాలులి త్రిపురారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురు వారం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి బాలింతలు గర్భిణీలకు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం మధ్యాహ్న భోజనం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్లు షేక్ ఫరిదా బేగం, నాగమణిలు మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలలో ఆయా గ్రామాల గర్భిణీలు బాలింతలకు మధ్యాహ్న భోజనం పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఏఎన్ఎంలో ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య పరీక్షలు చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం పౌష్టికాహారం అందజేస్తామని తెలిపారు కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ రాధికా, సూపర్ వైజర్లు కమల, లలితా కుమారి అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి బయలుదేరిన బిసి గురుకుల గణనాథుడు



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాల పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన గణనాథులను నేడు అనగా 21వ తేదీ గురువారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేయడానికి విద్యార్థుల ఉపాధ్యాయుల కోలాహలం మధ్య ఊరేగింపుగా కృష్ణా నది నూతన బ్రిడ్జి పై నుండి నిమజ్జనం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాలల సిబ్బంది సిబ్బందేతరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**మనం మోత్కూర్ :** జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ నాయకులు సిరిపంగి అరవింద్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం మోత్కూర్ లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిపంగి అరవింద్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన కార్యకర్తల కోసం సొంత సంపాదనతో 5లక్షల రూపాయల భీమా ఇస్తున్నారని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తుంగతుర్తి లో జనసేన పార్టీ జెండా ఎగురవేసేవిదంగా జనసైనికులు పనిచేయాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు నాయకులు పులుసు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మన తుంగతుర్తి నియోజకవర్గంలో 250 మందికి పైగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఉన్నారని తెలియజేశారు.రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ జనసేన జెండా నియోజకవర్గంలో ఎగురవేసేలా కార్యకర్తలు పని చేయాలని దిశ నిర్దేశించారు.ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మీసాల మహేష్, అనిల్, శివ, పవన్, సాయి, సంపత్, యాకస్వామి, పవన్ బూడిద, సాయి,యాసిన్,శేఖర్,చరణ్, నాగరాజు, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు లో రిజర్వేషన్ లు పాటించాలి

**-బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్**



**మోత్కూర్ :** మహిళా బిల్లు లో రిజర్వేషన్ లు పాటించాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు గురువారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూమహిళా బిల్లు ను ఆమోదం తెలపాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అందులో రిజర్వేషన్ లు పాటించకుండా అమలు చెయ్యాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధమే అవుతుందని ఏదో తూ తూ మంత్రంగా మోడీ చూస్తున్నారని దీనిని కేవలం బీజేపీ రాజకీయంగానే వాడుకుంటుందని తప్ప దేశ జనాభా లో 80% అన్ని కులాలైన %ఎ%, ఎస్టీ , బీసీ కులాలకు రిజర్వేషన్ లు అమలు చేయకుండా బిల్లు పాస్ చేస్తే చూస్తూ ఊరుకోవడానికి బహుజన కులాలు సిద్ధంగా లేవని అన్నారు .%ఎ ,ర% లకు ఇప్పటికే ఉన్న నియోజక వర్గాలలో మహిళా రిజర్వేషన్ లను అమలు చేస్తానడం %ాదీఐ% లకు అసలుకే రిజర్వేషన్ లు లేవంటం మోడీ చేతగాని ప్రభుత్వానికి నిదర్శనం అందుకే బీసీ,ఎస్సీ,ఎస్టీ కులాలకు మహిళా బిల్లులో ప్రత్యేక రిజర్వేషన్ లు ఇవ్వాలని అన్నారు

# ఘనంగా వినాయకచవితి పూజలు

**త్రిపురారం, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** మండలం కేంద్రంలోని త్రిపురారం,మర్రిగూడెం పలుగు, చెన్నాయిపాలెం,పలుగుతండ,అంజనపల్లి, నీలాయిగూడెం గ్రామపరిధిలోని యువకుల ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుడుని దర్శించుకున్న లిబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిలి బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి భారతీయుల అతి ముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ.పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు.దేశ వ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య తిలక్.భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేష పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో లోకమాన్య తిలక్ చేసిన క్రృషి అనన్య సామాన్యం.వినాయకుడికి 21రకాల ఆకులతో వూజిస్తారు.వినాయకుడు, గణేషుడు, వినాయక, విఘ్నేశ్వరుడు ఇలా 108 పేర్లు వున్నాయి.ఏనుగు రూపంలో కనిపించే ఈ దేవతా స్వరూపం భారతదేశంలోనే కాక నేపాల్,శ్రీలంక, థాయ్ లాండ్,బాలి, మొదలగు దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది.గణేషుడుని ఆటంకాలను తొలగించే వాడిగా,కళలకు, శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి,తెలివిని ఇచ్చేవాడిగా పూజిస్తారు.ఏ పూజ మొదలుపెట్టిన ముందర వినాయక పూజతోనే మొదలుపెడతారు అని నానుడి.అట్టి ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భరత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అనుముల అనంత రెడ్డి,మాజీ యంపిపి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకతి వెంకటరమణ,సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,నామ రాజు,మాజీ యంపిటిసి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరిటివ్ నాగెండ్ల క్రృష్ణారెడ్డి,యూత్ లీడర్ హరీష్,హరిచారి, వినోద్,రఘు నాయక్,అజయ్,హనుమయ్య, సతీష్ లక్కిఫుడ్ కోర్ట్ వంగాల భాస్కర్ రెడ్డి,ఇస్రం లింగస్వామి,గాలి నరేందర్ రెడ్డి, తారక రాముడు, వెంకన్న యాదవ్, షేక్ రఫీ, షేక్ సయ్యద్, పాతనబోయిన కోటయ్య, మోహన్ బాష,అబ్దుల్ కరీం మరియు ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, అనిల్,జగదీష్, అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఉచిత 24 గంటల కరెంటు ఉత్తి మాటే.. రొండి శ్రీనివాస్

**వేములపల్లి సెప్టెంబర్ 21( మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని చెబుతున్న మాటలు ఉత్తి మాటలేనని నాయకుడు పాల్వాయి రామ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బుగ్గ బాయ్ గూడెం విద్యుత్ సబ్స్టేషన్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తానని చెప్పి ఇప్పుడు సర్వీస్ ఛార్జీల పేరుతోటి రైతుల నుండి కరెంటు చార్జీలు వసూలు చేస్తూ 24 గంటల కరెంటు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు.రైతులు బోర్ల కింద వరి పైర్లు వేసుకొని రెండు నెలలు దాటిందన్నారు .ఈ సమయంలో ఇంకొక్క నెల రోజులు అయితే ముందుగా పెట్టిన పొలాలు రైతాంగానికి చేతికొచ్చే పరిస్థితి కానీ ఈ సమయంలో రైతులకు సరైన కరెంటు ఇవ్వకుండా లో వోల్టేజ్ పేరుతోటి రైతులకు కరెంటు



ఇవ్వనటువంటి పరిస్థితని కేవలం సబ్ స్టేషన్లలో రైతులకు కరెంటు 12 గంటలు మాత్రమే ఇస్తున్నార న్నారు.ఆ ఇచ్చే 12 గంటలు కూడా సరైన ఓల్టేజ్తో ఇవ్వనటువంటి పరిస్థితి దీని ద్వారా రైతుల మోటార్లు కాలిపోవడం స్టార్టర్లు కాలిపోవడం జరుగుతుందన్నారు.కాబట్టి విద్యుత్ అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రైతులకు ఇచ్చే 12 గంటలైనా సరైన ఓల్టేజ్ తో ఇవ్వాలి లేనియెడల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి,రేముడాల బిక్షం,పుట్టల సైదులు,బొంగర్ల వెంకటయ్య,అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సోమనబోయిన వెంకన్న,రేఖ కృష్ణమూర్తి,రేఖ సురేష్, రవీందర్ రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ లలో 93 శాతం బీసీ,ఎస్సి,ఎస్టీలకు 93 శాతం వాటా కెటాయించాలి




**త్రిపురారం,సెప్టెంబర్ 21 మనం న్యూస్:** నల్గొండ జిల్లా కేంద్రంలో 33 శాతం మహిళా రిజర్వేషన్ లలో 93 శాతం బీసీ,ఎస్సి,ఎస్టీలకు 93 శాతం వాటా కెటాయించాలి 33 శాతం మహిళా రిజర్వేషన్ లలో 93 శాతం బీసీ,ఎస్సి,ఎస్టీలకు 93 శాతం వాటా కెటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లులో 93 శాతం బిసి,ఎస్సి ఎస్టీ మహిళాలకు ఉపకోట కెటాయించాలన్నారు. ఒకవేళ ఎలా జరగకపోతే అగ్రవర్ణ దొర పొయి దొరసాని పార్లమెంటు, అసెంబ్లీలోకి ప్రవేశిస్తారని అన్నారు. దీనివల్ల బిసి,ఎస్సి,ఎస్టీ మహిళలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొంధకూడదని, 93 శాతం బిసి,ఎస్సి,ఎస్టీ మహిళలకు ఉపకోట 93 శాతం కల్పిస్తె ధర్మ సామాజ్ పార్టీ బిల్లుకు మద్దతు తెలుపుతుంధని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లయ్య, వెంకన్న, శ్రీను,జగన్,శంకర్, వినోద్ శివ,శ్రీను, వినోద్.నాయకురాళ్లు సత్యవతి, రజిత,జ్యోతి,పార్వతీ మరియుడిజైర్ మరియువివిధ మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి సుజామణి కన్నుమూత



**చండూరు -సెప్టెంబర్ 21 (మనం న్యూస్ ) :** మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి పాల్వాయి స్రవంతి మాతృమూర్తి పాల్వాయి సృజామని బుధవారం రాత్రి పరమవదించారు. చండూరు మండలం ఇడికూడ గ్రామంలో నివాసముంటున్న ఆమెకు బుధవారం రాత్రి బీపీ సమస్య రావడం తో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్టు తెలిపారు. వారి పార్థివ దేహానికి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వగ్రామంలో గురువారం రోజు అంత్యక్రియలు జరిపారు.

# వైభవంగా వినాయక శోభ యాత్ర



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 21, (మనం న్యూస్ ):** ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చినరామయ్య అన్నారు.గురువారం మండల కేంద్రం లో గణేష్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. గ్రామం నందు తూర్పు బజారు న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన్నరామయ్య, మాజీ ఎంపీపీ మంగమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమర్జనం కార్యక్రమ0లో ముందుగా పరిసర ప్రాంత భక్తులతో కలిసి వారు ప్రత్యేక పూజలు చేసినారు.అనంతరం సాయంత్రం సమయం లో వారు ఏర్పాటు చేసిన వినాయక శోభ యాత్ర కార్యక్రమం లో డిజే చప్పుల్లతో యువకులు,మహిళ లు, యువతులతో కలిసి మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ పాల్గొన్నారు.వారుచేపట్టిన భారీ వినాయక శోభ యాత్ర బస్టాండ్ పరిసర ప్రాంతనికి చేరుకొని డీజే పాటలతో బంగారు బతుకమ్మ పాటలకు యువతులు వేసిన నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. వీరు చేపట్టిన గణేష్ శోభ యాత్ర భక్తులను కనువిందుచేసాయి. దీనితో గ్రామ భక్తుల కరతాల ధ్వనులు,డిజే చప్పుల్ల తో యువలకుల నృత్యాలు,కేరింతలతో బస్టాండ్ పరిసర ప్రాంతాలలో సందడి నెలకొన్నది.గ్రామం లో ఏర్పాటు చేసిన విగ్రహాలను డప్పు చప్పుళ్ళు,డీజే ల నడుమ కోలాటాలు, డ్యాన్సలు చేస్తూ ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ భక్తులు,సిద్ధార్ధ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని రకాలుగా కృషి

**- జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్**



**నల్గొండ- సెప్టెంబర్ 21 (మనం న్యూస్ ):** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని రకాలుగా కృషి చేస్తామని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రవణ్ కుమార్ అన్నారు.గురువారం, టీఎన్జీవోస్ భవన్ లో నల్గొండ జిల్లా స్థాయి మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశము జరిగినది. నల్గొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల నుండి ఉద్యోగులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమానికి నల్గొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ కోశాధికారి మేడి జయరావు,పట్టణ అధ్యక్షుడు ఆకునూరి లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు తిరినగరు రమాదేవి పట్టణ సహధ్యక్షురాలు టి రేణుక, పట్టణ కోశాధికారి భీమనపల్లి దుర్గయ్య పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ధీరావత్ సైదులు నాయక్ మరియు మున్సిపల్ ఎంప్లాయిస్ రాష్ట్ర కన్వీనర్ జీ ప్రభాకర్ కమిటీ సభ్యుడు %జష్ట్ర%. శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఉద్యోగస్తుల సమస్యల పట్ల అన్ని విషయాలను చర్చించి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమిస్తామని ఉద్యోగస్తుల శ్రేయసే మా ధ్యేయమని తెలంగాణ సహకారం చేసిన కేసీఆర్ గ రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలుస్తామని తెలియజేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులుగా పి ప్రభాకర్,కార్యదర్శిగా ఎం సుమన్, సహాధ్యక్షులుగా ఖజారిఫుద్దీన్, కోశాధికారిగా జి శ్యామ్, ఉపాధ్యక్షులుగా ఎంఏ రషీద్, విజయ్ కుమార్, ఆర్ కళ్యాణి,సహాయ కార్యదర్శులుగా కే యాదయ్య, జివి రామచంద్రరావు,శ్వెంకటరమణ,ఆఫీస్ కార్యదర్శిగా ఎన్ జోజి స్పోర్ట్స్ కార్యదర్శిగా సిహెచ్ శ్రీ రాములు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి యాదగిరి పబ్లిసిటీ సెక్రటరీగా ఎం శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా,ఎస్ లింగయ్య వి సాయి బాబా,పి సరిత,సిహెచ్ భవాని ఎన్నికయ్యారు.వీరికి టీఎన్జీవోస్ నల్గొండ జిల్లా యూనియన్ హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది.

# పూర్వపు తాలూకా కేంద్రం నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి



**మనం న్యూస్ నాంపల్లి** :పూర్వపు పాత తాలూక కేంద్ర మైన నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ చేయాలని, లేదంటే దేవరకొండ రెవిన్యూ డివిజన్ లోనే కొన సాగించాలని, చండూర్ కొత్త రెవిన్యూ డివిజన్ లో కలుప వద్దని నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధాన సమితి, అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు బుధవారం కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం పదకొండు మండలాల తో ఉన్న దేవరకొండ జిల్లా కేంద్రం అయితే నాంపల్లి, చింత పల్లి, మర్రి గూడెం, గుర్రంపోడు మండలాలతో నాంపల్లి రెవిన్యూ డివిజన్ అవుతుంది అని వినతి పత్రం లో పేర్కొన్నారు. బౌగోలికంగా, విస్తీర్ణ పరం గా, నాంపల్లి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కు అన్ని రకాల అర్హతలు, అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. నాంపల్లి ని దేవరకొండ డివిజన్ లోనే కొనసాగిస్తా మని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో స్వాములవారి లింగోటం గ్రామ సర్పంచ్ అంగిరేకుల పాండు, నాంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శైలజ శ్యామ్ సుందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు, కాంగ్రెస్ నాయకులు గాదెపాక వేలాద్రి, పంగ కొండయ్య యాదవ్, ఎస్ కె షాంద్ పాషా, జర్నలిస్ట్ లిస్టులు గాలెంక గురుపాదం, సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, టిడిపి కార్యదర్శి మంగి మహేష్, సీపీఐ సహాయ కార్యదర్శి ఊరు పక్కా వెంకటయ్య, బిజెవైయం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్ గౌడ్, బిజీవైయం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, జర్నలిస్ట్ లు పెద్దిరెడ్డి అనంతరెడ్డి, జి వినోద్ కుమార్, తిరుమణి శేఖర్, సైదులు, అమర వీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరామ్, ఆర్యవైశ్య సంగం కన్వీనర్ వీరమళ్ళ నాగరాజు, తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

## – టౌన్ ఎస్ఐ రామాంజనేయులు,ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్



**కోదాడ,సెప్టెంబర్ 21 మనం న్యూస్:**
మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని టౌన్ ఎస్సై రామాంజనేయులు ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారంగుల అంజన్న గౌడ్ అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30 వ వార్డు శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణనాధుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పది రూపాయలకు మూడు కేజీలు,రెండు కేజీలు లడ్డు లక్కీ డ్రా లో పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. మూడు కేజీల లడ్డు భూమా అయేషా,రెండు కేజీల లడ్డు సట్టు వెంకటరమణ లు గెలుచుకోవడంతో వారికి లడ్డూలను అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయకుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాల వద్ద ప్రతి ఒక్కరికి లడ్డు పాట పాడాలని కోరిక ఉంటుంది కానీ అది కొందరికే నెరవేరుతుంది అని అన్నారు.శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ వారు ధనిక పేద తేడా లేకుండా అందరూ పాల్గొనే విధంగా పది రూపాయల కె లడ్డు కైవసం చేసుకోవచ్చు అనే వినూత్న కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం టౌన్ ఎస్సై రామాంజనేయులు,అంజన్ గౌడ్ లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,వార్డు పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



**మర్రిగూడ, సెప్టెంబర్ 21, (మనం న్యూస్ ):**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మర్రిగూడ మండలం కేంద్రం లో ఇందిరా గాంధీ విగ్రహం కూడలి దగ్గర రోడ్డు ప్రక్కన ఎంఆర్పిఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో మహాధర్నా చేయడం జరిగింది. ఈ సందర్బంగా పర్యవేక్షకులు పోలేని యాదయ్య మాదిగ మాట్లాడుతూ రెండు కేంద్ర మంత్రి వర్యులు జీ. కిషన్ రెడ్డి ప్రధాన మంత్రిని ఒప్పించి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టించాలి 2014 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన బిజెపి నమ్మకద్రోహం చేస్తుందని అన్నారు. సంపూర్ణ మెజార్టీతో ఉండి పార్లమెంట్లో ఎన్నో బిల్లులను నెక్కించుకుంటున్న బిజెపి వర్గీకరణ బిల్లును మాత్రం ఎందుకు విస్మరిస్తున్నదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్లు వర్గీకరణకు మద్దతు తెలిపి పరిష్కారం చేయాల్సిన ఈ సమయంలో జాప్యం చేస్తూ, మాటలతో కాలయాపన చేస్తూ మాదిగలకు నమ్మకద్రోహం చేయడం బిజెపి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు వర్గీకరణ చేయకపోతే బిజెపిని రాజకీయంగా బొంద పెడతారని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్ల గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా ఉద్యోగ నియామకాల్లో మాదిగ బిడ్డలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వర్గీకరణ లేకపోతే మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంది కనుక వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఎస్సి వర్గీకరణ చేయిస్తే కిషన్ రెడ్డి ని మాదిగలు గుండెల్లో కాపాడుకుంటారు ఎస్సి వర్గీకరణ చేయించకపోతే కిషన్ రెడ్డిని చరిత్ర క్షమించదు అని అన్నారు.ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు జిల్లా తిరుమలేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో దుబ్బా సంజీవ మాదిగ, జిల్లా జంగయ్య మాదిగ, జిల్లా నరసింహ మాదిగ, జిల్లా రవి మాదిగ, జిల్లా రమేష్ మాదిగ, కాసారపు రమేష్ మాదిగ ,పరమేష్ మాదిగ, బుషిపాక అంబేద్కర్ మాదిగ, కాసారపు నవీన్ మాదిగ,బుషిపాక నరేష్ మాదిగ తదితరులు పాలుగొన్నారు.

## 11వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష.



**మునుగోడు సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాధగోని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 11వ రోజు దీక్షను కొనసాగించారు మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మున్సిపాలిటీగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, సత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఖబర్దార్

### డీఎస్పీ నాయకురాలు పోకల ఎలిజబిత్



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు పక్షపాతి రాజు బోడ చేసినాను అనుచిత వ్యాఖ్యలకు ఆయన బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని జిల్లా బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు.బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా మహిళా నాయకురాలు పోకల ఎలిజబెత్ మరియు గోస్కొండ కవిత ఆధ్వర్యంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బోడరాజు కాంగ్రెస్ నాయకులు మహిళలను అవమానించడం బాధాకరమన్నారు. దళిత నాయకులని పని కట్టుకొని విమర్శించడం సూర్యుని మీద ఉమ్మేసినట్టే అని జిల్లా నాయకులుఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతకాలం దళితుల , మహిళల ఓట్లతో గెలిచిన విషయాన్ని మరిచిపోయి ఇష్టం వచ్చిన రీతిలో ఆర్ఎస్పి పై అనుచిత వ్యాఖ్యలు చేసి న ఎంతటి వారినైనా క్షమాపణ చెప్పేంతవరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొడ్డు కిరణ్ జిల్లా ఇన్చార్జి పంబల అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటబాక యాదగిరి కోటమ్మ మండోదరి సునీత కవిత తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మర్రిగూడ, సెప్టెంబర్ 21, (మనం న్యూస్ ):**మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ మర్రిగూడ నాయకులు నాగిళ్ళ మారయ్య ఆధ్వర్యంలో ఈ నెల 25న చండూర్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహనీయుల పొలిటికల్ ఫ్రింట్ మునుగోడు నియోజకవర్గ చైర్మన్ మల్ల యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్, ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు మహిళ సంఘాలు మేధావులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమరవీరుల సాధన సమితి అధ్యక్షులు కోరే సాయిరాం, బీసీ నాయకులు అంబళ్ల రవి గౌడ్, శ్రీనివాస్ చారి వెంకటాచారి,రాచకొండ బుద్ధ ట్రస్ట్ వ్యవస్థాపకులు గిరి నరసింహ,సందీప్ యాదవ్, పాండు గౌడ్, అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**మునుగోడు, సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని జక్కలవారిగూడెం లో గురువారం రోజున ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పర్యటించి నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. %చీ=+ూ% నిధుల కింద 20 లక్షల రూపాయలను కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్లు బిటి రోడ్లు రూపుదిద్దుకున్నాయనీ గ్రామల అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను కెసిఆర్ చొరవతో త్వరగా పూర్తి అయ్యాయని తెలంగాణ ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రజల కోసం పెద్దపీట వేశారని ఎన్నో అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొని ఆడారు. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ జక్కల శ్రీను, ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, ఎంపీటీసీ ఈదా నిర్మల శరత్ బాబు, మండల అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ పోలగోని సైదులుగౌడ్, మండల అధికారులు సుమలత, డిఈ రఘుపతి, ఏఈ రామకృష్ణ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, రావిరాల కుమారస్వామి, పెరమళ్ళ ప్రణయ్, పోలగొని విజయ్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్వేత, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల లింగస్వామి, ఉపసర్పంచ్ జక్కల నరసింహ, వార్డ్ మెంబర్లు దాసరి పరమేష్, లింగస్వామి, శ్రీశైలం, రవీందర్, నగేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు సిపిఎం మద్దతు

### – ఎమ్మెల్యేలు బెదిరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదుబండ శ్రీశైలం



**చండూర్, సెప్టెంబర్ 21 మనం న్యూస్):** తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు. గురువారం చండూరు తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న 11వ రోజు నిరవధిక సమ్మె లో భాగంగా బతుకమ్మలాడుతూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది గత 48 సంవత్సరాలుగా పేద మహిళలకు రక్తహీనత పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయుటకు ఎంతగానో కృషి చేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించుక ంటున్నారని ఆరోపించారు. ఇందులో 90 శాతం మంది దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలని వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు వారికి గౌరవ వేతనాలు కాకుండా కనీస వేతనం టీచర్ కు 26 ఆయాకు 18000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ప్రజా ప్రతినిధులు అధికారులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు నల్లగొండ జిల్లా నాటి నైజాం సర్కార్ను తరిమికొట్టిన పోరు గడ్డ అని వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అందుకున్న అంగన్వాడీ మహిళలని వారిని ఎమ్మెల్యేలు బెదిరిస్తే భయపడేది లేదని వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పోరాడుతున్న అంగన్వాడీ సంఘాల జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని లేనిపక్షంలో అంగన్వాడీలు చేసే పోరాటాల్లో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొంటూ వారికి అండదండలుగా ఉంటూ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న సిఐటియు సీనియర్ నాయకులుమొగుదాల వెంకటేశం , సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకన్న,బరిగెల రమణమ్మ, నాగమణి, కేదారి, జగదీశ్వరి,తారక, పి జ్యోతి, కే రాజేశ్వరి, బి శోభ, కే శారద, జంగమ్మ, పెద్దమ్మ, ఉష, వనజాత, పద్మ,సునీత,పి సునీత, విజయనిర్మల ,భాగ్యలక్ష్మి, వెంకటమ్మ, పార్వతమ్మ,విజయలక్ష్మి, బి ప్రమీల, జ్యోతి, సుజన, ఆయాలుఅండాలు ,సుగుణమ్మ,అనూష,కృష్ణవేణి,సోనీ,సాయమ్మ, వెంకటమ్మ, రాణి, నిర్మలమ్మతదితరులు పాల్గొన్నారు.

# సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఘోర ప్రమాదం

### – కారు బైక్ డికొని భర్త భార్య కుమారుడు దుర్మారణం

**చింతపల్లి సెప్టెంబర్ 20(మనం న్యూస్):**

నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పిఎపల్లి మండలం అక్కంపల్లి గ్రామపంచాయతీ వాస్తవ్యులు మద్దిమడుగు ప్రసాద్ తండ్రి అర్లప్ప అతని కుమారుడు కన్నయ్య అతని భార్య రమణ రెండు సంవత్సరాలనుండి హైదరాబాద్ లో వనస్థలిపురం లో కారు డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు బుధవారం మధ్యాహ్నం వాళ్లు హైదరాబాద్ నుండి బైక్ మీద ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో చింతపల్లి నాశర్లపల్లి పల్లి దగ్గెర అతివేగంగా వస్తున్నా కారు వీళ్ళని డి కొట్టింది వీళ ్ళ అక్కడికడే కొడుకు కన్నయ్య తండ్రి ప్రసాద్ మృతి చెందారు మృతి చెందిన తండ్రి కొడుకులను దేవరకొండ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు భార్య రమణ కు తీవ్రంగా గాయలయ్యాయి. ఆమెను



వెంటనే హైదరాబాద్ కు మెరుగైన వైద్యము కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో అతని భార్య రమణ చనిపోయింది. ఈ మరణ వార్త విన్న గ్రామ ప్రజలు శోక సంద్రం లో మునిగి కన్నీరు మున్నీరు గా విలపించారు.





## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో నేడు గౌడ సంఘం నాయకుల భేటీ



**చిట్యాల, సెప్టెంబర్ 21(మనం న్యూస్ ):** చిట్యాల మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రూ. 20లక్షల నిధులు కేటాయించడం పట్ల చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు. అయితే కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కోసం తేదీని, సమయాన్ని, నిర్ణయించుటకు రాజకీయ పార్టీలకు అతీతంగా మండలంలోని ప్రతి ఒక్క గౌడ కుల పెద్దలతో, ప్రజా ప్రతినిధులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో, గీత కార్మిక సొసైటీ అధ్యక్షులతో, సభ్యులతో శుక్రవారం 22వ తేదిన ఉదయం 7గంటలకు నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో సమావేశం ఉందని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు రేపు రావాల్సిందిగా శంకుస్థాపన తేదీని సమయాన్ని మన అందరి అభిప్రాయం మేరకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్ణయిస్తారని అందరు హాజరు కావాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## పాల్వాయి సృజమని భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి సృజమని అనారోగ్యంతో గురువారం మరణించారు విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూర్ మండలం ఇడికూడా గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపరచారు. కార్యక్రమంలో పాల్వాయ్ స్రవంతి కుటుంబ తదితరులు ఉన్నారు.

## పాల్వాయి సృజమానికి శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ నాయకులు




**మునుగోడు సెప్టెంబర్ 21(మనం న్యూస్) :** కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి సతీమణి పాల్వాయి సృజమని గురువారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మునుగోడు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల ప్రదీప్ రెడ్డి, మేకల రామస్వామి, మారవు అంజయ్య, ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షులు మల్లేష్, యాదవ్, ఆరేళ్ల సైదులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయపర్తి లింగయ్య, ఓబీసీ సెల్ అధ్యక్షులు నరసింహచారి, ఆరేళ్ల సైదులు, పందుల పర్వతాలు,కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జడ్పీ వైస్ ఛైర్మన్ గోపగాని మాతృ వియోగం

## అనారోగ్యంతో తెల్లవారుజామున స్వర్గస్తులైన గోపగాని మాతృమూర్తి వీరభద్రమ్మ

**ఆత్మకూర్(ఎస్)సెప్టెంబర్21 (మనం న్యూస్):** వయో భారానికి తోడు అనారోగ్యంతో తెల్లవారుజామున స్వర్గస్తులైన సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ మాతృమూర్తి వీరభద్రమ్మ మరణం గోపగాని కుటుంబ సభ్యులకు తీరని లోటని సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గోపగాని వెంకటనారాయణగౌడ్ స్వగ్రామం ఆత్మకూర్ మండలం బొప్పారం గ్రామంలో ఆత్మకూర్ మండలం బొప్పారం గ్రామంలో వీరభద్రమ్మ పార్థీవ దేహానికి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి మంత్రి జగదీష్‌రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆభగవంతుడు వీరభద్రమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరినారు. వెంకట్‌నా రాయణగౌడ్ సోదరుడైన పిర్టీయూటీ ఎస్ ఆత్మకూర్ ఎస్ మండలం శాఖ గోపగాని సుధాకర్‌గౌడ్‌తో పాటు మరో నలుగురు సోదరులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉద్యోగాలలో కూమారులు ముందుకు కొనసాగడానికి వీరభద్రమ్మ చేసిన ప్రోత్సహం ఎనలేనిదని అన్నారు. అంత్యక్రియాలు జరిగే వరకు సువూరు రెండు గంటల పాటు బోప్పారంలోనే గడిపిన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ అంత్యక్రియలు తంతులో పాల్గొనానరు. బీఆర్ఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నేతలు వీరభద్రమ్మకు పార్దివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



# కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని విగ్రహానికి విగ్రహ ప్రతిష్టాపన కమిటి ఆద్వర్యంలో పూల మాలవేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్బంగా చేనేత నాయకులు మాట్లాడుతూ తెలంగాణ పేరును భారతదేశ వ్యాప్తంగా వినిపించి తెలంగాణ ఉద్యమ రుచిని చూపించిన మహనేత కొండ లక్ష్మణ్ బాపూజీ అని అలాంటి మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకొవాలని అన్నారు.కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు నేటీకి మరువరానిదన్నారు. ఈ కార్యక్రమంలో సూరపల్లి శివాజి, వంగరి రఘు, మేకని యాదగిరి, విడం వెంకటేశం, చిలుకూరి శ్రీను, మణిపూరి దాసు, దోర్నాల సత్యనారాయణ, చిన్న విడం వెంకటేశం, గంజి ఆశోక్, సూరపల్లి లక్ష్మి నారాయణ,గుర్రం సత్యనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

# రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు

**తిరుమలగిరి, సెప్టెంబర్21(మనం న్యూస్):** పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై బిల్లు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముదు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎస్పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీనుమాదిగ దీక్షాలో పాల్గొని మాట్లాడుతూ తీర్మానాలు చేసి, కమిషన్లు వేసి వర్గీకరణ పోరాటానికి కట్టుబడి ఉన్నామనే బీజేపీ అధికారంలో ఉండి కాలయాపన చేస్తుందని సత్వరమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అదిష్టానం స్పందించి ఈపార్లమెంట్ సమావేశాల్లో బిల్లు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈదీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల ఇంఛార్జి పడిశాల ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు కందుకూరి శ్రీనివాస్‌మాదిగ, కందుకూరి చంద్రయ్య, కందుకూరి సోమేష్, పడిశాల చందు, శ్రీను, అనిల్‌కుమార్, యాదగిరి, నర్సింహ, నరేష్, సోమయ్య, పెద్దాపురం దయాకర్, పడిశాల చింటూ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి



**పెన్‌పహాడ్, సెప్టెంబర్21(మనం న్యూస్):** దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాల అభివృద్ధి చెందాయని అనాజీపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో రూ. 10లక్షల వ్యంతో సీసీ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తొమ్మిది సంవత్సరాల ప్రత్యేక రాష్ట్రంలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ఈకార్యక్రమంలో లక్కపాక వినోద్, అధ్యక్షుడు లక్కపాక నర్సయ్య, సైదులు, జానికి రాములు, పిచ్చయ్య, దేవయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ పెరోషిప్ నూతన కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి, సెప్టెంబర్21(మనం న్యూస్):** పాస్టర్స్ ఫెలోషిప్ తిరుమలగిరి మండల కమిటీని తుంగతుర్తి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు విపి డానియల్, కార్యదర్శి మందుల బాబురావు సమక్షంలో మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి. జయరాజు, గౌరవ అధ్యక్షులు విపి డానియల్, కార్యదర్శి మందుల బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. జాకబ్, ఉపాధ్యాయులు లాజరస్, సామేలు, ప్రధాన కార్యదర్శిగా థామస్, సహాయ కార్యదర్శి ప్రేమ్, సాగర్, కోశాధికారి అబ్రహ్మాం, కమిటీ సభ్యులు జాన్‌పాల్‌రవ, రాజు, సోలమన్‌రాజ్, లాజరస్, బాబులను ఎన్నుకున్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 11వ వర్దంతి

**తిరుమలగిరి, సెప్టెంబర్21జ (మనం న్యూస్):** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్దంతి సందర్భంగా తిరుమలగిరి చేనేత సహకార సంఘంలో మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలవమాలలు వేసి నివాళులర్పించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య కోసం ఎన్నో రకాల పోరాటల చేసి ఆతర్వాత దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర వహించి ఎన్నో సంఘాలు రూపొందించి తదనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని సైతం రాజనీమా చేసి ఉద్యమానికి నడుము కట్టిన మొట్ట మొదటి నాయకుడు స్వర్గీయ ఆచార్యా కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. వారు చేసిన సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు దుస్సా రామ్మూర్తి, మద్దూరి కృష్ణమూర్తి వంగరి సోమకృష్ణ, ఎనగందుల రవి, అంబాదస్, కోటయ్య, శంకరయ్య, జయరాములు, మల్లయ్య, సిద్ధి రాములు, కోట రాములు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**తిరుమలగిరి, సెప్టెంబర్21(మనం న్యూస్):** తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి ఉప్పలయ్య, కొమ్ము పెద్ద ఎల్లయ్య, పాల్వాయి బిక్షం, మైసయ్య, ఎల్లయ్య, నాగయ్య, శ్రీను, అంజయ్య, రామలింగం, నరేష్, లక్ష్మణ్, దయాకర్, సైదులు, ప్రకాష్, శ్రీకాంత్ వారితో పాటు పలువురు నాయకులు టీఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన గొలుసుల వెంకన్న, యాదగిరి, నర్సయ్య, గొలుసుల బుచ్చయ్య వాళ్ల కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

